# దేవుడు భీకరుడైయున్నాడు

**స్తుతి**—దేవుడు ఏమైయున్నాడోదానిని బట్టి, దేవుని యొక్క గుణ గణాలను బట్టి, ఆయన నామమునుబట్టి, ఆయన స్వభావమును బట్టి ఆయనను స్తుతించుదాము.

**దేవుని గుణగణాలు**—దేవుడు భీకరుడైయున్నాడు.

**నిర్వచనము**—విస్మయాన్ని కలిగించేవాడు, గంభీరమైనవాడు, మహోన్నతుడు, ఆశ్చర్యకరుడు, మహనీయుడు.

**లేఖన భాగము**—నిర్గమకాండము 15:11, యోబు 37:22, కీర్తనలు 47:1-2, కీర్తనలు 66:1-5

**పాపములు ఒప్పుకొనుట**—మౌనముగా దేవుని యెదుట మన పాపములను ఒప్పుకుందాము. మనము మన పాపములను ఒప్పుకొనినయెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులను చేయును. 1యోహాను 1:9 (NASB)

**కృతజ్ఞతలు చెల్లించుట**—దేవుడు చేసిన ప్రతి కార్యములకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదాము. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. 1 థెస్సలోనికయులు 5:16

**మధ్యవర్తిత్వము**—ఇతరుల తరుపున ప్రార్థించుటకు దేవుని వద్దకు వద్దాము.

**మన స్వంత పిల్లల కొరకు**—ఒక్కొక్క తల్లి ఒక్క బిడ్డ కొరకు ప్రార్థించాలి. మొదట దేవుని వాక్యాన్ని పెట్టి ప్రార్థించాలి. ఆ తర్వాత వారియొక్క ప్రత్యేకమైన ప్రార్థనావసరత కొరకు ప్రార్థించాలి.

**లేఖన భాగము**—ప్రభువా ______ నీ యెదుట ప్రార్థన చేసి నీవు మహాత్మ్యము గలిగిన భీకరుడవగు దేవుడవని, నీ ఆజ్ఞలను అనుసరించి నడచు వారి యెడల నీ నిబంధనను, కృపను జ్ఞాపకము చేయువాడవని ఒప్పుకొనునట్లు సహాయము చేయుము(దానియేలు 9:4)

మొదటి తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత.

రెండవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత.

మూడవ తల్లి ఎంపిక చేసిన బిడ్డ యొక్క ముఖ్యమైన ప్రార్థనావసరత.

**ఉపాధ్యాయులు /పాఠశాల సిబ్బంది**—ఈ క్రింది వాక్యమును బిడ్డల కొరకు పెట్టి ప్రార్థించండి

**లేఖన భాగము** _______ చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపునకు తిరిగి, నీ యందలి విశ్వాసముచేత, పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లువారి కన్నులు తెరువుము దేవా! అపోస్తలలుల కార్యములు 26:18

**పాఠశాల యొక్క అవసరతలు**

1. మీ పాఠశాలలో ఆత్మీయ ఉజ్జీవము  కొరకు మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపు కొరకు ప్రార్థించండి.
2. మీ పాఠశాలలో టీచర్లు మరియు విద్యార్థుల యొక్క క్షేమము కొరకు ప్రార్థించండి.
3. మీ పాఠశాలలోని ఇతర ప్రార్థనావసరతల కొరకు ప్రార్థించండి.

**ప్రార్థించే తల్లుల ప్రార్థనావసరతలు**

1. ప్రపంచములో ఉన్న ప్రతి పాఠశాల ప్రార్థన చేత కప్పబడాలి మరియు ప్రార్థించే గుంపులు నిలకడగా ఉండాలి అని ప్రార్థించండి.
2. ఈ పరిచర్య దేవుని కాపుదలలో వుండునట్లు మరియు పవిత్రతతోను, ఐక్యతతోను ఉండునట్లు ప్రార్థించండి.
3. ఈ పరిచర్యలో అనేకమైన ప్రార్థించే గుంపులను సన్నద్ధము చేయడానికి, అనేక దేశాలకు ఈ పరిచర్య చేరుటకు మరెంతో మంది దాతలు ఈ పరిచర్యలో పాలిభాగస్తులవుటకు ప్రార్థించండి.

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్

**ప్రార్థనా సహవాసములో మనము ప్రార్థించే ప్రతి అంశము ఈ సహవాసములోనే గుప్తంగా ఉంటుంది.**